ఒద్దిరాజు సోదరుల

# దుష్ట పంచాయితి

## మరికొన్ని నాటకాలు



**ఒద్దిరాజు సోదరులు:** తెలుగునాట తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వికాసంలో వీరి పాత్ర గణనీయమైనది. ఈ ఇద్దరూ సంఘసేవలోనూ, సాహిత్యసేవలోనూ వైతాళికుల వలె కృషి చేశారు. వరంగల్ జిల్లా కేసముద్రం మండలంలోని ఇనుగుర్తి గ్రామంలో జన్మించారు. ఒద్దిరాజు సోదరుల్లో పెద్దవారయిన సీతారామచంద్రరావు గారు 2 ఏప్రిల్ 1887లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు రంగనాయకమ్మ, వెంకటరామారావు. కాగా సీతారామచంద్రరావు గారి తమ్ముడు రాఘవ రంగారావు గారు 4 ఏప్రిల్ 1894న జన్మించారు. వీరిని నరసింహారావుగారు, రంగనాయకమ్మగారు దత్తత తీసుకొని పెంచినారు. ఈ ఇద్దరు సోదరులు చిన్నతనం నుంచి కలిసి తిరిగారు. కలిసి చదువుకున్నారు. ఆలోచనల్ని పంచుకున్నారు. ఇద్దరూ కలిసి అనేక ప్రయోగాలు చేశారు. కొత్తదనం కోసం వెతుకులాట వీరిద్దరి జీవితంలో కనిపించే ప్రధానాంశం. తెలియని విషయాల్ని నేర్చుకోవాలన్న తపన ఇద్దరిలోనూ ప్రస్ఫుటంగా కనిపించేది. జీవితాన్ని సృజనాత్మకంగా మలుచుకోడానికి ఎవరి పద్ధతిలో వారు కృషి చేశారు. భాషల్ని నేర్చుకోవడంలోనూ, సాహిత్యరచనలు అధ్యయనం చేయడంలోనూ, స్వయంగా రచనా వ్యాసంగం నిర్వహించడంలోనూ విలక్షణమైన రీతిన ముందుకు వెళ్ళారు. తమకు తాము అనేక దారులు వేసుకున్నారు. బిరుదరాజు రామరాజు గారు చెప్పినట్టు ఒద్దిరాజు వారి సౌదార్యము లోకమునకు అత్యంతాదర్శం కాదగినది. రచనా వ్యాసంగానికి సంబంధించి వస్తే ఒద్దిరాజు సోదరులు కలిసియు విడివిడిగాను అనేక నవలలు, నాటకాలు, పద్యకృతులు, మహాకావ్యములు, ఖండకావ్యములు, గేయాలు, శాస్త్రగ్రంథాలు, నవీన విజ్ఞాన గ్రంథాలు సంస్కృత ద్రావిడ అనువాదాలు అనేకం రచించారు. ఇప్పటికీ అముద్రితంగా వుండిపోయిన రచనలు అనేకం. ఆ రచనలు ఈతరం పాఠకుల కోసం వెలుగులోకి రావలసిన అవసరం ఉంది. దీనిని గుర్తించినందునే మొదటగా వారు రాసిన నాటకాలు, ఇతర రచనలు ఇప్పుడు పుస్తకరూపంలో వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఒద్దిరాజు సోదరులు రాసిన తొమ్మిది నాటకాలు ఈతరం పాఠకుల ముందుకు వస్తున్నాయి.

ఒద్దిరాజు సోదరుల

# దుష్ట పంచాయితి

మరికొన్ని నాటకాలు

పాలపిట్ట–బుక్స్
హైదరాబాద్

**Oddiraju Sodarula**

**DUSHTA PANCHAYATI**
**Marikonni Natakalu**

© Writer

| | | |
|---|---|---|
| Cover Design | : | Naseer Shaik |
| First Edition | : | April, 2012 |
| For Copies | : | Palapitta Books<br># 16-11-20/6/1/1<br>403, Vijayasai Residency<br>Saleem Nagar, Malakpet<br>Hyderabad - 500 036<br>Phone: 040-2767 8430<br>palapittabooks@gmail.com |
| Printed at | : | Charita Impressions<br>Azamabad, Hyderabad<br>Ph.040-2767 8411 |
| Price | : | ₹ 90 |

# ఒక మాట

తెలంగాణలో నాటకరచనకు ఆద్యులనదగినవారిలో ప్రముఖులు ఒద్దిరాజు సోదరులు. తెలంగాణ వైతాళికులు ఈ సోదరులు. వారి రచనల్లో ఇంకా కొన్ని అచ్చుకావాల్సి వుంది. వాటిని పాఠకుల ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నంలో ఇది మూడో పుస్తకం. దీనిలో దుష్ట పంచాయతి, జమీందారీ తౌరు, ఎఱువు సొమ్ము, రాణాప్రతాప సింహుడు ఉన్నాయి. ఊళ్ళల్లో పంచాయతీలు నడిచే తీరు బోధపడుతుంది– దుష్ట పంచాయతి నాటకం చదివితే. కాగా జమీలు పోయినా, జమీందార్ల సంస్థానాలు పోయినా వారి దర్జా మాత్రం పోలేదు. అలనాటి వైభవాన్ని ప్రదర్శించ పూనుకుంటారు. ఇది మానవ స్వభావంలోని ఒక వైచిత్రి.

ఎఱువు సొమ్ము కూడా ఒక చిత్రమైన నాటకం. తమకు లేని దర్జాకు పోతే వచ్చే తిప్పల గురించిన వైనం ఇందులో ఉంది. డాబుసరికి పోకూడదన్న నీతి ఉంది. తమకు ఇష్టం లేనప్పుడు, లేదని స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. విభిన్న వ్యక్తులు, విభిన్న సందర్భాల్లో వ్యవహరించే తీరుతెన్నులు ఎలా ఉంటాయో ఈ నాటకంలో చూడొచ్చు.

రాణాప్రతాప సింహుడు నాటకం దేశభక్తికి సంబంధించిన ఆలోచనల్ని ప్రోది చేస్తుంది. ధన, మాన ప్రాణాల కన్నా దేశభక్తి, ఆత్మగౌరవం ఎంతో ముఖ్యమని ప్రవచించే ఇతివృత్తం ఈ నాటకాన్ని రక్తి కట్టించింది. కళాత్మక విలువలు ఈ నాటకానికి బలాన్ని చేకూర్చాయి. దేశం పట్ల, సాటి మనుషుల పట్ల బాధ్యతగా వ్యవహరించడమెలానో ఈ నాటకం చెబుతుంది. చరిత్రనీ, వర్తమానాన్నీ కలగలుపుతూ చారిత్రక నాటకాలు ఎలా రాయవచ్చునో ఈ పుస్తకం చదివితే తెలుస్తుంది. ప్రదర్శనాయోగ్యమైన ఈ నాటకాల ప్రదర్శనకు ఎవరైనా చొరవ చూపెట్టాలి. ఈ దిశగా ఆలోచిస్తే ఒద్దిరాజు సోదరుల సాహిత్యచైతన్యం ఎంతటి ఉన్నతమైనదో అర్థం చేసుకోవచ్చు. అందుకు తార్కాణంగా నిలిచే ఈ నాటకాలు చదవడం పాఠకుల అనుభవపరిధిని విస్తృతం చేస్తుంది. కనుకనే ఈతరం పాఠకుల ముందుకు ఈ పుస్తకాన్ని తీసుకు వస్తున్నాం.

**– పాలపిట్ట బుక్స్**

# ఇందులో...

1. దుష్ట పంచాయితి ..................................... 7

2. జమీందారి తౌరు ..................................... 23

3. ఎఱువు సొమ్ము ........................................ 91

4. రాణా ప్రతాపసింహుడు ........................... 163

॥ శ్రీః ॥

# దుష్ట పంచాయితి

## 1 దృశ్యము

1 వ స్థలము – పాటికొండలో పుల్లయ్య ఇల్లు.

ప్రవేశం – పుల్లయ్య, విస్తారి, ఉళ్లెక్కం, బండయ్య, ధూళిగాడు.

విస్తారి – ఎట్లనో గెలుచుకొచ్చినవు గదయ్యా!

పుల్లయ్య – గెలిస్తేం కాని, బలే కర్చుయిందిరా విస్తారి

ఉళ్లెక్కం – కర్చు కాకుండా కార్యమౌతుందా ఎక్కణ్ణయినా? మాట్లాడవేం?

విస్తారి – ఔను, కర్చుయింది – కార్యమయింది – అదే పదివేలు.

ధూళిగాడు – కర్చు కాకుండ కార్యం కాలేకపోయిందా? ఎదురులేకనేపాయె.

బండయ్య – ఎదురులేకపాయెనంటె యీ రహస్యం యింకెక్కండ్లకు తెలిసిందా మణి?

పుల్లయ్య – మనం అందరికి తెలిసేదాక వూరుకున్నం గనుకనా?

విస్తారి – తొందరపడటమే మంచిదయింది. లేకుంటె యీ వూళ్లో వున్న

మీసాలపోతులు వూరుకునే ఘటాలేనా?

ధుళిగాడు – మాజ్జరి, గీజ్జిరి అంతా గుప్చుప్‌గా అయిపోయింది కనుక–

విస్తారి – మాజ్జరి మీద అందరి దస్కతులు మనమే చేస్తిం గద. ఆథోనాటికి ప్రాణం మీదికి రాదా?

పుల్లయ్య – అంతధైర్యం లేక చేస్తినా.

బండయ్య – చేస్తే చేస్తివి. కర్చు పూడ్చుకోవటానికి యేంజేస్తివో.

పుల్లయ్య – చూడరాదు మతి. (స్మృతినభినయించి) తెల్లవారి ఇంత పొద్దెక్కింది. వొక్క శేర్సింది జాడలేదు. వూళ్లో కొంచెం తిరిగిరావల్సి వుండె.

(సేతు సింధి మాల వెంగళప్ప ప్రవేశించును)

పుల్లయ్య – మన్నీలకింక తీరలేదు కాదు.

వెంగళప్ప – వస్తుండగా జమాదారయ్య ఆపుకున్నాడు. ఆయనకో చాకలోణ్ని అప్పజప్పి వస్తున్నా.

పుల్లయ్య – మా పనికి ఎవరు అడ్డంరాకూడదు విన్నావా? పంజులు వచ్చి ఎంత సేపైందో చూడు. నీకోసం ఇంత ఆలస్యమైంది. మనం వక్కసారి ఊళ్లో తిరిగి సమాచారాలు కనుక్కోరావాలె. లేకుంటే మనం యేమి చేసినట్లు?

వెంగళప్ప – పోదాం. ఏ వాడకు పోదాం?

పుల్లయ్య – (విచారించి) ఇవాళ్ల పెద్దబజారన్న పోదాం (సంచులతో) పదండి.

(అందరూ నిష్క్రమింతురు).

## 2 వ స్థలము - పెద్ద బజారు

అగ్గిరావు ఇంటి ముందట.

ప్రవేశము – గ్రామ పంచాయితీ కోర్టు మున్సిప్ పుల్లన్న – విస్తారి

మొదలగు సభ్యులు – వెంగళప్ప కూర్చుని యుందురు.

పుల్లయ్య – (వీధిలోనొక దిక్కును వ్రేలితో చూపుచు) చూసినావా, ధూళిగా! యీ బజార్లో యిట్ల గుంటలుంటే మంచిదేనా? యింటి వానికి సోయి వుండవద్దా, వెంగళప్పా. అతగాణ్ని మా దగ్గెరికి పిలువు.

(వెంగళప్ప నడిమి వాకిటిలోనకు పోయి)

వెంగళప్ప – అగ్గిరావు దొరా! అగ్గిరావు దొరా!

(తెలిలో) ఎవరయ్యా, పిలిచేది?

వెంగళప్ప – నేను శేకుసింధి వెంగళప్పను.

(తెలిలో) ఏమిటోయ్ వెంగళప్పా?

వెంగళప్ప – ఒక్కసారి యీవలికి రాండి. పిలుస్తున్నరు.

(తెలిలో) నన్ను పిలిచేవారెవరోయ్?

వెంగళప్ప – మునసబుగారు.

పుల్లయ్య – ఇంక ఇంట్లోంచి రాడా.

అగ్గిరావు – (వెలుపలికి వచ్చి) ఎక్కణ్ణోయ్ మునసబ్ గారు?

వెంగళప్ప – ఇంటిముందర నిలుచున్నాడు దొర?

(ఇరువురు వీధిలోనకు వత్తురు)

పుల్లయ్య – నీకోసం ఎంతసేపు బజార్లో నిలుచుండాలె. పనితీరదా?

అగ్గిరావు – (ఏమితోచక పుల్లయ్యను ఎగాదిగ చూచుచుండును).

పుల్లయ్య – అట్లు చూస్తున్నవేమి? యెన్నడు మనుష్యులను చూడలేదా? అసలు వైదికం నిలబెట్టి లౌక్యం అంతా వెళ్లిపోయిందా? బాగనే వెళ్లిపోయింది. వచ్చిన ఆఫీసరుకు నమాస్తే అయినా చేయనేర్పకుండ.

అగ్గిరావు – ఎవరికి చేయవల్సివుండె నమస్తే.

పుల్లయ్య – ఎవరికంటె – మీరు – ఆఫీసర్లకు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1003**

* * *

**Read other books of Oddiraju Brothers @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=346**